క్లుప్తంగా

విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలి

నిర్మల్‌టౌన్: పట్టణంలో భగత్‌సింగ్ విగ్రహం ఏర్పాటుకు కోసం స్థలం కేటాయించాలని పీడీఎస్‌యూ నాయకులు బుధవారం మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్‌కు వినతిపత్రం అందించారు. జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో వారిని కలిశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్, నాయకులు దిగంబర్, ఆకాశ్, జగన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

దస్తురాబాద్: మండలంలోని మల్లాపూర్ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 32 మంది విద్యార్థులకు వైద్యపరీక్షలు నిర్వహించారు. జ్వరం, జలుబుతో బాధపడుతున్న వారికి సిబ్బంది మందులు అందించారు. ఆరోగ్య విస్తరణాధికారి వేణుగోపాల్, హెల్త్ అసిస్టెంట్ మల్లేశం, పల్లవి తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ నాయకులతో సమావేశం


మాట్లాడుతున్న ఆర్డీవో రత్నకల్యాణి

నిర్మల్‌చైన్‌గేట్: జిల్లా కేంద్రంలోని తన కార్యాలయంలో బుధవారం ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసీల్దార్లతో ఆర్డీవో రత్న కల్యాణి సమావేశమయ్యారు. ఓటరు జాబితా సవరణకు సంబంధించి అభ్యంతరాలుంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. నిర్మల్ నియోజకవర్గంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

వడ్డెరలు ఐక్యతతో సాగాలి

మామడ: వడ్డెరలు ఐకమత్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సంపంగి ప్రభాకర్ అన్నారు. బుధవారం మండలంలోని దిమ్మదుర్తిలో వడ్డెర యువజన సంఘం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయ నాయకులు పంపించే మద్యం మత్తుకు బానిస కాకూడదని పేర్కొన్నారు. సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గంగాధర్, నాగన్న, శ్రీనివాస్, నాగభూషన్, మోహన్, కృష్ణకాంత్, సాయికుమార్ ఉన్నారు.

అంగన్‌వాడీల వంటావార్పు


వంట చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

లక్ష్మణచాంద: తమ సమస్యలు పరిష్కరించాలని మండల కేంద్రంలో బుధవారం అంగన్‌వాడీ సిబ్బంది వినూత్నంగా నిరసన చేపట్టారు. ప్రధాన రోడ్డు పక్కనే వంటవార్పు చేసి తమ నిరసన తెలిపారు. ఆ సంఘం మండల అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శి భాగ్యలక్ష్మి, సభ్యులు రాజామణి, గంగామణి, లలిత, కమల, పద్మ, విజయ, సునీత, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పారిశుధ్యంపై నిర్లక్ష్యం వద్దు

లోకేశ్వరం: గ్రామాల్లో పారిశుధ్యంపై నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఎంపీడీవో సోలమాన్‌రాజ్ అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఉపాధిహామీ సిబ్బందికి, పంచాయతీ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామంలో తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి రోడ్లను శుభ్రం చేయాలని సూచించారు.

రోడ్ల నాణ్యత పరిశీలన

కుభీర్: మండల కేంద్రంలో బుధవారం క్వాలిటీ కంట్రోల్ అధికారులు సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించారు. ఉపాధిహామీ పథకం కింద మార్చిలో రూ.40లక్షలతో నిర్మించిన సీసీ రోడ్ల పనుల్లో నాణ్యత లోపించిందని గతంలో పలువురు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. అధికారులు కుభీర్‌కు వచ్చి సీసీ రోడ్ల నాణ్యతను పరిశీలించారు. క్వాలిటీ కంట్రోల్ ఇంజినీర్ గౌరేశ్, పంచాయతీరాజ్ ఏఈ సూర్యతేజ, వర్క్ ఇన్‌స్పెక్టర్ సునీల్ ఉన్నారు.

పనులకు భూమిపూజ

కడెం: మండలంలోని లింగాపూర్ గ్రామం నుంచి గోదావరి రేవు పుష్కరఘాట్ వరకు రూ.40 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణానికి బుధవారం సర్పంచ్ బాలవ్వ భూమిపూజ చేశారు. అలాగే రూ.10 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ సరళాదేవి, ఉప సర్పంచ్ రంజిత్, కార్యదర్శి మౌనిక, లచ్చన్న, రమేశ్, రాజేశ్వర్, నర్సయ్య తదితరులు ఉన్నారు.

పరిహారం చెల్లించాలి

కుభీర్: వర్షాలతో నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కాంగ్రెస్ నాయకుడు, కిరణ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ కిరణ్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని నిగ్వాలో తెగులు సోకిన సోయాపంటను ఆయన పరిశీలించారు. ఎంపీటీసీ దేవిదాస్, రాజన్న ఉన్నారు.

గణనాథుడికి వీడ్కోలు


దిలావర్‌పూర్‌లో యువకుల కోలాటం


దస్తురాబాద్: మున్యాలలో స్వామివారిని నిమజ్జనం చేసేందుకు తీసుకెళ్తున్న భక్తులు


ముధోల్: సరస్వతీనగర్‌లో..

దిలావర్‌పూర్: మండల కేంద్రంలో బస్టాండ్ ప్రాంతంలోని కొత్తకాలనీలో ఏర్పాటు చేసిన గణనాథుడికి వీడ్కోలు పలికారు. స్థానిక నవాంజనేయ, ఏకనాథ ఆలయం మీదుగా శోభాయాత్ర నిర్వహించగా కోలాట బృందం సభ్యులు నృత్యాలు చేస్తూ స్వామివారిని సాగనంపారు. నిర్వాహకులు చంద్రప్రకాశ్, బంజ గంగయ్య, ఈశ్వర్‌గౌడ్, సత్యం, నారాయణ, రాములు పాల్గొన్నారు.

నిమజ్జనానికి తరలిన గణనాథులు

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, బుట్టపూర్, గొడిసీర్యాల, రేవోజీపేట, మల్లాపూర్, భూత్కూర్, దేవునిగూడెం గ్రామాల్లో బుధవారం గణేశుడి నిమజ్జనం నిర్వహించారు. వీధుల్లో శోభాయాత్ర అనంతరం సమీపంలోని వాగులు, చెరువుల్లో నిమజ్జనం చేశారు.

ఖానాపూర్: పట్టణంలో జరిగే నిమజ్జనం కోసం బుధవారం మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. రహదారికి అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి రోడ్డుపై గుంతల్లో కంకర బూస్టను వేయించారు. విద్యుత్ అధికారుల సాయంతో రోడ్డుకు అడ్డంగా ఉన్న తీగలను తీయించేశారు. కార్యక్రమంలో కమిషనర్ మనోహర్, ఎస్సై లింబాద్రి ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని కుంబి గ్రామంలో గణేశ్ నిమజ్జనం ఘనంగా నిర్వహించారు.

ముధోల్: మండలంలోని సరస్వతీనగర్, ముద్గల్ గ్రామాల్లో నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. అంతకుముందు వినాయక మండపాల వద్ద భక్తులకు అన్నదానం చేశారు.


భైంసారూరల్: కుంబిలో

కొనసాగుతున్న ఆశవర్కర్ల సమ్మె

నర్సాపూర్(జి): ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆశవర్కర్లు సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. బుధవారం మండల కేంద్రంలోని సామాజిక ఆసుపత్రి ఎదుట వారు మాట్లాడారు. తమకు కనీస వేతనం రూ.18 వేలు, ప్రమాద బీమా సౌకర్యం రూ. 5 లక్షలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందజేయాలని కోరారు.

దస్తురాబాద్: మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఆశవర్కర్ల సమ్మె కొనసాగుతోంది. అనసూర్య, సుజాత, గోదావరి, లక్ష్మీ, గంగామణి తదితరులు పాల్గొన్నారు.

పెంబి: మండలకేంద్రంలోని పీహెచ్‌సీ ఎదుట మండలంలోని ఆశవర్కర్లు సమ్మె చేశారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి, హెల్త్ కార్డులు, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు.


లోకేశ్వరంలో బతుకమ్మ ఆడుతున్న ఆశవర్కర్లు

బతుకమ్మ ఆడి నిరసన

లోకేశ్వరం: తమ సమస్యలు పరిష్కరించాలని లోకేశ్వరం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆశవర్కర్లు బతుకమ్మ ఆడి నిరసన తెలిపారు. ఆ సంఘం మండలాధ్యక్షురాలు ఆనంద, గోదావరి, కల్యాణి, స్వప్న, సాయన్న, అనురాధ, సవిత, శారద, సబిత, గంగామణి మమత పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

సారంగాపూర్: అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గర పడుతుందని.. కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బీజేపీ బలోపేతానికి కృషి చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు రావుల రాంనాథ్ అన్నారు. మండలంలోని ఆలూరు గ్రామంలో బుధవారం పార్టీ నాయకులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ పర్యటనకు వస్తున్న ప్రధాని మోదీని చూసి సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎందుకు అందుబాటులో ఉండటం లేదో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారి వెంట నాయకులు వెంకటేశ్, కరిపె విలాస్, చాణక్య, అఖిల్‌గౌడ్, పోతన్న తదితరులు ఉన్నారు.

కుభీర్‌లో 'ఇంటింటికీ బీజేపీ'

కుభీర్: రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు భోస్లే మోహన్‌రావ్ పటేల్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. వారి వెంట మాజీ ఎంపీపీ సుభాష్ పటేల్, కమ్‌లేష్, పండిత్, పుప్పాల లింగం, దత్తాత్రి తదితరులు ఉన్నారు.


కుభీర్‌లో మాట్లాడుతున్న మోహన్‌రావు పటేల్

రోడ్డు పనులు పరిశీలించిన డీఎఫ్‌వో

దస్తురాబాద్: అటవీశాఖ పరిధిలోకి వచ్చే బీటీ రోడ్డుకు అనుమతులు వచ్చేలా ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తానని డీఎఫ్‌వో రాంకిషన్ యాదవ్ అన్నారు. బుధవారం మండలంలోని మున్యాల నుంచి గొడిసీర్యాల(జీ) వరకు మూడు కిలోమీటర్లు, గొడిసీర్యాల గ్రామం నుంచి రేవోజీపేట ఎక్స్ రోడ్డు వరకు రెండు కిలోమీటర్ల మేర నిర్మించే బీటీ రోడ్డును వారు పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందిని పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట ఎఫ్‌డీఓ భవాని శంకర్, ఎఫ్ఆర్‌వో అనిత, డీఆర్‌వో సిద్దార్థ, ఎఫ్‌బీవో లక్ష్మీనర్సయ్య తదితరులు ఉన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న డీఎఫ్‌వో రాంకిషన్

అర్హులనే ఎంపిక చేయాలని ధర్నా

నిర్మల్‌చైన్‌గేట్: గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి.. దళితబంధు పథకానికి అర్హులనే ఎంపిక చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నారు. గ్రామసభ నిర్వహించకుండా దళితబంధుకు ఆర్థికంగా ఉన్నవారిని, బీఆర్ఎస్ నాయకులను ఎంపిక చేయడాన్ని నిరసిస్తూ లోకేశ్వరం మండలంలోని పుస్పూర్ గ్రామస్తులు సీపీఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పుస్పూర్‌లో ఎనిమిది మంది ధనవంతులను దళితబంధుకు ఎంపిక చేశారని.. వెంటనే వారి పేర్లు తొలగించి పేదల పేర్లు లాటరీ పద్ధతిన ఎంపిక చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్ వరుణ్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నిర్మల్ డివిజన్ కమిటీ సభ్యులు ఫసిద్దీన్, లోకేశ్వరం మండల కార్యదర్శి టి.ముత్తన్న, నాయకులు ప్రసాద్, అంబేద్కర్ సంఘం నాయకులు ద్యగారి లక్ష్మణ్, గైని దత్తు, బండి రవి, నవీన్, దత్తు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న గ్రామస్తులు

కొండా లక్ష్మణ్ సేవలు చిరస్మరణీయం

నిర్మల్‌చైన్‌గేట్: కొండా లక్ష్మణ్ బాపూజీ సేవలు చిరస్మరణీయమని బీజేపీ ఆదిలాబాద్ పార్లమెంటరీ కన్వీనర్ అయ్యన్నగారి భూమయ్య అన్నారు. బుధవారం బాపూజీ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయం ఎదుట వారి విగ్రహానికి బీజేపీ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి రావుల రాంనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ మల్లికార్జున్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు సామ రాజేశ్వర్‌రెడ్డి, మెడిసమ్మె రాజు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీ గాదే విలాస్, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అర్జున్, కౌన్సిల్ సభ్యులు అయ్యన్నగారి రాజేందర్, రాజు పాల్గొన్నారు.

భైంసాటౌన్: పట్టణంలోని పద్మశాలి సంఘ భవనంలో బుధవారం ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సంఘం పట్టణాధ్యక్షులు సట్లవార్ మహేశ్, గౌరవాధ్యక్షులు పుట్టావార్ కాశీరాం, కృష్ణదాస్, వెంకటేశ్, మురళీధర్, రామకృష్ణ ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని తిమ్మాపూర్, ఖానాపూర్ పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. పాత ఎల్లాపూర్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయుడు వాల్గొట్ కిషన్ 35 మంది విద్యార్థులకు నోట్‌బుక్‌లు, పెన్నులు పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, ఖానాపూర్ పద్మశాలి సంఘం అధ్యక్షుడు అల్వాల శ్రీనివాస్, నారాయణ, శంకర్, శ్రీనివాస్, రవిచరణ్, నవీన్ తదితరులు ఉన్నారు.


నిర్మల్‌లో నివాళులర్పిస్తున్న బీజేపీ నాయకులు

తానూరు: మండల కేంద్రంలోని ఎంఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో లక్ష్మణ్‌బాపూజీ జయంతి నిర్వహించారు. పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు మురళి, మండల అధ్యక్షులు భూమన్న, అశోక్, కేశవ్‌దాస్, గంగాధర్, చిన్నన్న, సాయినాథ్, గాయత్రి ఉన్నారు.

కుంటాల: మండలంలోని కల్లూర్, ఓలా, కుంటాల, పెంచికల్‌పాడ్ గ్రామాల్లో బాపూజీ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు గుద్దేటి గంగాధర్, నారాయణ, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, చిన్నారెడ్డి, లక్ష్మణ్‌పటేల్, దశరథ్, పురుషోత్తం, భోజన్న, నరేశ్, సాయికుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.


ఖానాపూర్ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో..


ముధోల్: చించాలలో నాయకుల నివాళి

లోకేశ్వరం: మండల కేంద్రంలో పలువురు నాయకులు కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నయ్య, నాగేష్, పోశెట్టి, ధర్మపురి, మహేశ్ పాల్గొన్నారు.

ముధోల్: మండలంలోని చించాలలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బాపూజీ చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ సంఘ సభ్యులు పి.సత్యనారాయణ, జి.సర్వేశ్, జి.కమలాకర్, జి.విఠల్, నవీన్, పి.ప్రసాద్ తదితరులు ఉన్నారు.

వినాయకుడికి కొనసాగుతున్న పూజలు


ఖానాపూర్: విద్యానగర్‌లో మాజీ ఎంపీ పూజలు


తానూరు: భోసిలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి పూజలు


లక్ష్మణచాంద: తిర్పెల్లిలో..

ఖానాపూర్: పట్టణంలోని పలు వినాయక మండపాల వద్ద బీజేపీ నాయకులు, మాజీ ఎంపీ రాథోడ్ రమేశ్ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మాజీ ఎంపీని నిర్వాహకులు సన్మానించారు. వారి వెంట నాయిని సంతోష్, తోకల బుచ్చన్న, అనిల్‌రావు, డి.మల్లయ్య, రాజేశ్వర్, కిషన్, రవీందర్‌రెడ్డి, రాము, శ్రీధర్, రవి తదితరులు ఉన్నారు.

ఖానాపూర్: పట్టణంలోని త్రిశూల్‌యూత్ మండపం వద్ద మహిళలు కంకుమపూజలు, అన్నసంతర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. అంబేద్కర్‌నగర్ కాలనీలోని మండపం వద్ద అన్నదానం చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్య జాన్సన్‌నాయక్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

తానూరు: మండలంలోని భోసి గ్రామంలో కర్ర వినాయకుడికి బుధవారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ బాశెట్టి సాగరబాయి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా గణేశ్ ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే, జడ్పీ వైస్ చైర్మన్‌ను సన్మానించి ప్రసాదం అందించారు. వారి వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోతారెడ్డి, వీడీసీ అధ్యక్షులు ఉత్తం బాలేరావు, గణేశ్ కమిటీ గౌరవ అధ్యక్షులు నాగ్‌నాథ్, అధ్యక్షులు మురళి పాల్గొన్నారు.

కొరడి గణపతిని దర్శించుకున్న ఎమ్మెల్యే

భైంసారూరల్: మండలంలోని మాటేగాం గ్రామంలో కొరడి గణపతిని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

కుంటాల: మండలంలోని సూర్యాపూర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయంలో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. వారి వెంట సర్పంచ్ బక్కి సునీత, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు దొంతుల శివాజీ, ఉపసర్పంచ్ ఆయిటి రాజన్న, సాయికిరణ్, మల్లేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని పొట్టపెల్లి, తిర్పెల్లి గ్రామాల్లో వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పొట్టపెల్లిలో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో మండపం వద్ద అన్నదానం చేశారు. కార్యక్రమంలో తిర్పెల్లి సర్పంచ్ క్రిష్టారెడ్డి, యూత్ సభ్యులు విజయ్, సాగర్, రవి, అజయ్ పాల్గొన్నారు.

పెంబి: వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తే గిరిజన గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. బుధవారం పెంబిలో గణేశుడి మండపం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిరువ్యాపారులకు గొడుగులు పంపిణీ చేశారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

నిర్లక్ష్యపు ఏర్పాట్లు



జిల్లా కేంద్రంలో గణేశుడి నిమజ్జనానికి ఏర్పాట్లు చేయడంలో అధికారులు, పాలకులు విఫలమవుతున్నారు. శోభాయాత్ర నిర్వహించే గాంధీచౌక్, నాయుడివాడ, బంగల్‌పేట్‌లోని రోడ్లపై ఏర్పడిన గుంతల్లో కంకర, డస్ట్ పోసి వదిలేశారు. దీంతో రోడ్లపై కంకర తేలి ప్రమాదకరంగా మారింది. వినాయక సాగర్ వద్ద నిమజ్జనం చేసే ప్రాంతంలో బారికేడ్లు ఏర్పాటు చేయలేదు.

– సాక్షి ఫొటోగ్రాఫర్, నిర్మల్

భూమిపూజ

కుంటాల: కుంటాలలో వడ్డెర సంఘ భవన నిర్మాణానికి ప్రభుత్వం రూ.రెండు లక్షలు మంజూరు చేసింది. బుధవారం భవన నిర్మాణానికి సర్పంచ్ సమత భూమిపూజ చేశారు. పీఏసీఎస్ చైర్మన్ సట్ల గజ్జారాం, దత్తాద్రి, నగేశ్, పీరాజీ పాల్గొన్నారు.

ఖాళీగా ఎంపీడీవో కార్యాలయం


కార్యాలయంలో ఖాళీగా అధికారుల కుర్చీలు

కుభీర్: కుభీర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం మధ్యాహ్నం ఒక్క అధికారి కూడా లేకపోవడంతో కుర్చీలు ఖాళీగా దర్శనమిచ్చాయి. అటెండర్ మాత్రమే విధుల్లో ఉన్నారు. దీంతో వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చిన ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై ఎంపీడీవో లింబాద్రిని 'సాక్షి' వివరణ కోరగా ప్రశ్నించగా తాను సీనియర్ అసిస్టెంట్‌తో కలిసి భైంసా ఎస్టీవో కార్యాలయానికి వెళ్లానని.. సూపరిటెండెంట్ కార్యాలయంలో ఉండాలని పేర్కొన్నారు.

'ప్రభుత్వ నిర్లక్ష్యమే కడెం ప్రాజెక్ట్‌కు శాపం'

కడెం: రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కడెం ప్రాజెక్ట్‌కు శాపంగా మారిందని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పాద్దుటూరి సతీశ్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని హరిత రిసార్ట్స్‌లో విలేకరులతో మాట్లాడారు. ప్రాజెక్టు 15వ నంబర్ వరద గేటు విరిగిపడడంతో వేలాది క్యూసెక్కుల నీళ్లు గోదావరిలో కలుస్తున్నాయని పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టకుండా కేవలం రంగులు వేసి చేతులు దులుపుకుందని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో నాయకులు రఫీక్, రహీం, రాజన్న, జగన్‌రెడ్డి, మల్లయ్య, సత్యంచారి, యాదగిరి, బబ్లూ, గంగన్న, తదితరులు ఉన్నారు.

కడెం: రాష్ట్ర ప్రభుత్వానికి కమీషన్ల కాళేశ్వరంపై ఉన్న శ్రద్ధ కడెం ప్రాజెక్ట్‌పై లేదని రైతు సంఘం నాయకుడు హపవత్ రాజేందర్‌నాయక్ ఆరోపించారు. బుధవారం మండల కేంద్రంలో మాట్లాడారు. ఇప్పటికైనా ప్రాజెక్టును ఆధునీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆ సంఘం కిసాన్ మోర్చా అధ్యక్షుడు ముక్కెర గంగాధర్, ధీరజ్, తదితరులు ఉన్నారు.

సంక్షిప్త వార్తలు

సన్మానం

కుంటాల: చదువుతోనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్ పేర్కొన్నారు. కల్లూర్ వాసవి కళాశాల విద్యార్థులు శ్రీకర్, దానేష్, అభిలాష్, అవినాష్, ఆదర్శ పాఠశాల విద్యార్థులు సాయికిరణ్, శివాజీపటేల్, జాదవ్ సురేశ్ అగ్నిపథ్‌కు ఎంపికయ్యారు. వారిని తమ కళాశాలల్లో సన్మానించారు. దీనికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రిన్సిపాళ్లు శ్రీనివాస్ ప్రసాద్, సాయిలు, గట్టుపల్లి శ్రీనివాస్, శ్రీకాంత్, జానకీరాం తదితరులు పాల్గొన్నారు.

పీఏసీఎస్‌కు రూ.72 లక్షల ఆదాయం

కుభీర్: మండల కేంద్రంలోని పీఏసీఎస్‌కు 2022–23 సంవత్సరానికి రూ.72లక్షల ఆదాయం వచ్చినట్లు సీఈవో క్రాంతికుమార్ తెలిపారు. బుధవారం సంఘం మహాజన సమావేశం చైర్మన్ రేకుల గంగాచరణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బకాయిలు రూ.18కోట్లు వసూలు చేసి.. కొత్తగా రూ.20కోట్ల రుణాలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం సంఘం రూ.40 కోట్ల టర్నోవర్‌తో నడుస్తుందని చెప్పారు. త్వరలో వ్యాపార సముదాయ భవనం నిర్మిస్తామని అన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ మెంచు రమేశ్, డైరెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

'సహకరించినందుకు కృతజ్ఞతలు'

భైంసాటౌన్: భైంసాలో నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జనోత్సవాలు ప్రశాంతంగా ముగిసేలా సహకరించిన అధికారులు, ప్రజాప్రతినిధులు, కుల, యువజన సంఘాలు, మండలి నిర్వాహకులకు ఉత్సవ సమితి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విలాస్ గాదేవార్, రామకృష్ణగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు వారు ఓ ప్రకటన విడుదల చేశారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

సోన్: మండల కేంద్రానికి చెందిన సంగం లింగన్నకు రూ.60వేల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. బుధవారం సోన్‌లో బాధితుడికి బీఆర్ఎస్ నాయకులు చెక్కు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శానం గంగాధర్, అంబేకర్ ప్రసాద్, దాసరి శ్రీనివాస్, కాంతయ్య, రాము, ప్రకాశ్ పాల్గొన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
నిర్మల్
90106 10882
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
నిర్మల్ మరియు ముధోల్ :
జి.గంగాధర్ - 7997958182
టోల్ ఫ్రీ నెం.: 1800 425 9899